రేషన్ డీలర్ల సంఘం మండల కమిటీ

పోశాలు, అధ్యక్షుడు

దామెర, జనవరి 1 : రేషన్ డీలర్ల సంఘం మండల కమిటీ సోమవారం ఎన్నికైంది. అధ్యక్షుడిగా సదిరం పోశాలు, ఉపాధ్యక్షులుగా ముత్యాల శ్రీలత, శ్రీదే వి, ప్రధాన కార్యదర్శిగా మంద రాజేందర్, కోశాధికారిగా సుజాత, ప్రచార కార్యదర్శిగా మాదారపు భరత్ ఏకగ్రీవంగా ఎన్నిక య్యారు. మరో 12 మందిని కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా రాజు

పరకాల, జనవరి 1 : జాతీయ బీసీ సంక్షేమ సంఘం పరకాల అధ్యక్షుడిగా తాళ్ల పల్లి రాజును నియమించినట్లు జిల్లా అధ్యక్షుడు పూజారి సాంబయ్య పేర్కొన్నారు. రాజుకు నియామక పత్రాన్ని అందించారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి, భాస్కర్ పాల్గొన్నారు.

భగత్ యూత్ గ్రామ కమిటీ ఎన్నిక

కోరె సుధాకర్, అధ్యక్షుడు

ఖానాపురం, జనవరి 1: మండలంలోని ధర్మ రావుపేట భగత్ యూత్ కమిటీని సోమవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కోరె సుధాకర్, ఉపాధ్యక్షుడిగా సిడిమిండ్ల సోమయ్య, ప్రధాన కార్యదర్శిగా కర్రె రమేశ్, సహాయ కార్యదర్శిగా రాజబోయిన ప్రభాకర్, కన్వీనర్‌గా తండ రమేశ్, ముఖ్య సలహాదారులుగా తక్కళ్లపల్లి కరుణాకర్, కొడిమాల సురేశ్, కొలుగూరి దేవేందర్, చీర లింగయ్య, కొనుకటి రమేశ్, జంగిలి వెంకన్నను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో కత్తాల వెంకటేశ్వర్‌రావు, యాకస్వామి, కరుణాకర్, అశోక్, రాజన్న, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్‌కు నియామక పత్రాన్ని ఇస్తున్న రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్

'ముదిరాజ్' మండల అధ్యక్షుడిగా శ్రీనివాస్

హసన్‌పర్తి, జనవరి 1 : ముదిరాజ్ మహాసభ యూత్ మండల అధ్యక్షుడిగా పెద్దమ్మ శ్రీనివాస్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లబోయిన అశోక్ సోమవారం నియామక పత్రాన్ని అందజేశారు. కాగా, తన నియామకానికి సహకరించిన ముదిరాజ్ నాయకులకు శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు.

రేపు మండల సభ

సంగెం, జనవరి 1 : మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రవీందర్ తెలిపారు. ఎంపీపీ కందకట్ల కళావతి అధ్యక్షతన ఉదయం 11 గంటలకు సభ ప్రారంభమవుతుందని పేర్కొన్నారు. సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, పీఏసీఎస్ చైర్మన్లు, అధికారులు సకాలంలో హాజరుకావాలని కోరారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

అమ్మబడును

★సుబేదారి నందు గల గర్ల్స్ హాస్టల్ ఫర్నిచర్‌తోని అమ్మబడును. హాస్టల్లో ఉండి వంట చేయుటకు వంట మనిషి కావలెను. (లేడీస్). సంప్ర: 8328620934.
NTW-321540

CHANGE OF NAME

★I, PENDEM SAVITRI, R/o. H.No: 4-77, LIC CLY, VIDYARANYAPURI, WARANGAL- 506009, T.S CHANGED MY NAME AS PONNALA SAVITHRI W/o. POLLALA SHYAMSUNDER
NT-319311

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777618
9182777213
WARANAGAL
9182777556
9182777557
9182777558
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777554
JANGAON
9182777565

హనుమకొండ చౌరస్తా : ప్రెస్‌క్లబ్‌లో కేక్ కట్ చేస్తున్న జర్నలిస్టులు

నెక్కొండ : నూతన సంవత్సర వేడుకల్లో బీఆర్‌ఎస్ నాయకులు

నర్సంపేట రూరల్ : వేడుకల్లో పాల్గొన్న చిన్నారులు

పోచమ్మమైదాన్ : క్రీస్తుపురం చర్చిలో ప్రార్థన చేస్తున్న పాస్టర్

ఘనంగా నూతన సంవత్సర వేడుకలు

- ఊరూరా, వాడవాడలా సంబురాలు జరుపుకొన్న ప్రజలు
- పలు చోట్ల పాల్గొన్న అధికారులు, ప్రజాప్రతినిధులు

సుబేదారి : కమిషనరేట్‌లో కేక్ కట్ చేస్తున్న సీపీ అంబర్ కిశోర్ ఝా

వరంగల్ : వరంగల్, హనుమకొండ జిల్లాల వ్యాప్తంగా నూతన సంవత్సర వేడుకలను సోమవారం ఘనంగా జరుపుకొన్నారు. గ్రేటర్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా ఉద్యోగుల సమక్షంలో కేక్ కట్ చేశారు. ఉద్యోగులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యోగులు, కాంట్రాక్టర్లు కమిషనర్‌కు పూల మొక్కలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో అదనపు కమిషనర్ అనీసుర్ రషీద్, హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ మహేందర్ జీ, ఆర్‌డీవో రమేశ్, బల్దియా సీఎంహెచ్‌వో రాజేశ్, హెచ్‌వో రమేశ్, డీపీఆర్‌వో అయూబ్ అలీ, కుడా సీపీవో అజిత్‌రెడ్డి, డీసీపీ ప్రకాశ్‌రెడ్డి, డిప్యూటీ కమిషనర్లు కృష్ణారెడ్డి, రవీందర్ పాల్గొన్నారు.

పోలీసు కమిషనరేట్‌లో..

సుబేదారి : హనుమకొండలోని పోలీసు కమిషనరేట్‌లో సీపీ అంబర్ కిశోర్ ఝా కేక్ కట్ చేసి, పిల్లలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ 2024లో ప్రతి ఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. డీసీపీలు అబ్దుల్ బారి, రవీందర్, సీతారాం, అదనపు డీసీపీలు రాగ్యానాయక్, సంజీవ, సురేశ్ పాల్గొన్నారు.

ప్రెస్‌క్లబ్‌లో..

హనుమకొండ చౌరస్తా : న్యూ ఇయర్ వేడుకలను హనుమకొండలోని ప్రెస్‌క్లబ్‌లో అధ్యక్షుడు వేముల నాగరాజు, కార్యదర్శి బొల్లారపు సదయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. క్లబ్ ఆవరణలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సభ్యులకు స్వీట్ బాక్సులను పంపిణీ చేశారు. టీయూడబ్ల్యూజే ఐజేయూ హనుమకొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్, సభ్యులు పాల్గొన్నారు.

వరంగల్ : క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న గ్రేటర్ కమిషనర్ షేక్ రిజ్వాన్ బాషా

పరకాల : క్యాంపు కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి

టీజీవో భవన్‌లో..

హనుమకొండ : హనుమకొండ టీజీవో భవన్‌లో వేడుకలు నిర్వహించారు. కేక్ కట్ చేసి పంపిణీ చేశారు. అలాగే, పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా పుట్టిన రోజు సందర్భంగా ఆయనకు శాలువా కప్పి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే గ్రేటర్ కమిషనర్ రిజ్వాన్ బాషా, ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిని కలిసి శుభాకాంక్షలు చెప్పారు. టీజీవో ఉమ్మడి జిల్లా కోఆర్డినేటర్ జగన్‌మోహన్‌రావు, వరంగల్ జిల్లా అధ్యక్షుడు మురళీధర్ రెడ్డి, ఫణి కుమార్, ప్రవీణ్ కుమార్, కిరణ్ కుమార్ గౌడ్ పాల్గొన్నారు.

పరకాల వేడుకల్లో ఎమ్మెల్యే రేవూరి

పరకాల/ఆత్మకూరు : పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్‌రెడ్డి కేక్ కట్ చేసి నూతన సంవత్సర వేడుకలను నిర్వహించారు. నియోజకవర్గ ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అలాగే, ఆత్మకూరులోని వేణుగోపాల స్వామి దేవస్థానాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి, మాజీ ఎంపీ సిరిసిల్ల రాజయ్య దర్శించుకున్నారు. మొదటిసారి ఆలయానికి విచ్చేసిన రేవూరికి వేద పండితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అలాగే, ఆత్మకూరులోని జీజేఎం పెంతెకొస్తు చర్చిలో ఎమ్మెల్యే రేవూరి పాల్గొని పాస్టర్‌తో కలిసి కేక్ కట్ చేశారు.

నెక్కొండలో..

నెక్కొండ : మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ నాయకులు నెక్కొండ సొసైటీ చైర్మన్ మారం రాము ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి సంబురాలను నిర్వహించారు. కార్యక్రమంలో నర్సంపేట బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్ యాదవ్, సొసైటీ మాజీ చైర్మన్ రవీందర్‌రెడ్డి, బీఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి టీ శివ కుమార్, ఉప సర్పంచ్ వీరభద్రయ్య, తాళ్లూరి తిరుపతి, జే వేణు పాల్గొన్నారు.

చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు

పోచమ్మమైదాన్ : నూతన సంవత్సరం సందర్భంగా పోచమ్మమైదాన్‌లోని ఐపీసీ క్రీస్తుపురం చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఆరాధన నిర్వహించి, కేక్ కట్ చేసి బైబిల్‌లోని అంశాలపై సందేశం ఇచ్చారు. కార్యక్రమంలో పాస్టర్ సామ్యేల్, కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, సంఘ పెద్దలు, విశ్వాసులు పాల్గొన్నారు.

నూతన సంవత్సర వేడుకల్లో .. యువకుడిపై కత్తితో దాడి

కరీమాబాద్, జనవరి 1: నూతన సంవత్సర వేడుకల్లో జరిగిన వివాదంలో కొందరు వ్యక్తులు యువకుడిపై కత్తితో దాడి చేశారు. దీంతో తీవ్రంగా గాయపడిన బాధితుడు ఎంజీఎం దవాఖానలో చికిత్స పొందుతున్నాడు. సోమవారం తెల్లవారుజామున బీఆర్ నగర్‌లో గిరబోయిన మహేందర్‌కు కొందరు యువకులకు గొడవ జరిగింది. దీంతో స్థానికులు ఇరు వర్గాలను సముదాయించడంతో అక్కడి నుంచి వెళ్లిపోయారు. కొద్దిసేపటి తర్వాత యువకులు మళ్లీ వచ్చి కత్తులతో మహేందర్‌పై దాడి చేశారు. బాధితుల ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 22 మందిపై కేసు

దామెర, జనవరి 1 : మండలంలో చేపట్టిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 22 మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై కొంక అశోక్ సోమవారం తెలిపారు. ఆదివారం రాత్రి మద్యం తాగి వాహనాలు నడిపిన వారిపై కేసులు నమోదు చేశామన్నారు.

మద్యం మత్తులో దాడి

పలువురిపై కేసు నమోదు

ఖిలావరంగల్, జనవరి 1: వరంగల్ మిల్స్‌కాలనీ పోలీసు స్టేషన్ పరిధిలో వేర్వేరు చోట్ల మద్యం మత్తులో ఇతరులపై దాడి చేసిన 8 మందిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మిల్స్‌కాలనీ సీఐ సురేశ్ తెలిపిన కథనం ప్రకారం.. శివనగర్‌కు చెందిన శివరాత్రి రాజేశ్ రోడ్డుపై వెళ్తుండగా అదే ప్రాంతానికి చెందిన ఆలకుంట రాజు, చందు, అనిల్ మద్యం మత్తులో గాజు పెంకుతో దాడి చేశారు. తీవ్రంగా గాయపడ్డ అతడిని స్థానికులు ఎంజీఎం దవాఖానకు తరలించారు. అలాగే శివనగర్‌కు చెందిన అల్తాఫ్ అలీ కరీమాబాద్‌లో రోడ్డు ప్రమాదంలో గాయపడ్డాడు. అతడి సోదరుడు సద్దాం హుస్సేన్‌కు ప్రమాదంపై ఆరా తీస్తుండగా వడ్డెపల్లి రవి, శ్రీకాంత్ సద్దాంపై అకారణంగా దాడి చేశారు. అలాగే ఉర్సు బీఆర్ నగర్‌లో గిరిపోయిన మహేందర్‌పై మహేశ్, అనిల్, రాజేశ్, సంపత్‌తో పాటు మరి కొంత మంది మద్యం మత్తులో దాడి చేయడంతో అతడిని కుటుంబ సభ్యులు ఎంజీఎం దవాఖానకు తరలించారు. బాధితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

పాత కక్షలతో వ్యక్తిపై..

చెన్నారావుపేట, జనవరి 1: పాత కక్షలతో కొందరు ఒకరిపై దాడికి పాల్పడిన ఘటన మండంలోని లింగగిరిలో జరిగింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగగిరి గ్రామానికి చెందిన పులి రమేశ్‌పై ఆదివారం రాత్రి అదే గ్రామానికి చెందిన గట్టు విష్ణు, యాకన్న, నవీన్ రాములుపై గొడ్డలి, రాడ్‌లతో దాడి చేసి తీవ్రంగా గాయపరిచారు. కుటుంబ సభ్యులు సమాచారం అందించడంతో పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని రాములును దవాఖానకు తరలించారు. ఇరు వర్గాల నుంచి ఫిర్యాదులు అందాయని, విచారణ చేస్తున్నట్లు ఎస్సై శ్రీనివాస్ తెలిపారు.

మహిళను వృద్ధాశ్రమంలో చేర్పించిన పోలీసులు

హనుమకొండ చౌరస్తా, జనవరి 1 : చింతగట్టు బ్రిడ్జి వద్ద ఆదివారం రాత్రి ఒంటరిగా ఉన్న సుమారు 50 సంవత్సరాల మహిళను పలివెల్పుల గ్రామంలోని లార్డ్ వృద్ధాశ్రమంలో చేర్పించినట్లు సీఐ అబ్బయ్య తెలిపారు. మహిళ బంధువులు 87126 85004 నంబర్‌ను సంప్రదించాలని పేర్కొన్నారు.

వైభవంగా అయ్యప్ప మహా పడిపూజ

కొత్తవాడలో ఆలయంలో పడిపూజలో మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్

పోచమ్మమైదాన్, జనవరి 1 : గ్రేటర్ వరంగల్ 23వ డివిజన్ కొత్తవాడలోని శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయంలో మాజీ కార్పొరేటర్ యెలుగం శ్రీనివాస్ గురుస్వామి ఆధ్వర్యంలో వైభవంగా సోమవారం మహా పడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ 25వ మాల ధారణ పురస్కరించుకుని శ్రీ అయ్యప్ప స్వామి మహా పూజ, దీపాలంకరణ, అర్చనలు, అభిషేకాలు ఏర్పాటు చేశారు. దేవాలయం ప్రాంగణంలో అయ్యప్ప నామస్మరణ, శరణుఘోష మధ్య కొత్తవాడ ప్రజలు పూజలో పాల్గొన్నారు. అయ్యప్పస్వాములతో పాటు వేలాది మంది భక్తులు తీర్థ ప్రసాదాలు తీసుకుని, మహా అన్నదానం స్వీకరించారు. ఈ పూజా కార్యక్రమాల్లో కంభంపాటి కుమారస్వామి, వెంకటమల్లు, ఆడెపు సదానందం, దామెర సర్వేష్, రాములు, రాజేందర్, రాజమల్లు, చిప్ప వెంకటేశ్వర్లు, మండల శంకర్, సతీష్, మురళీ, ఆలయ అర్చకులు కిరణ్ శర్మ, అర్చకులు గజ్జెల రాజ్‌కుమార్, గజ్జెల ఓంకార్ పాల్గొన్నారు.

ఆలయాల్లో భక్తుల సందడి

వేయిస్తంభాల ఆలయంలో పూజలు చేస్తున్న యువతులు

హనుమకొండ చౌరస్తా, జనవరి 1 : నూతన సంవత్సరం సందర్భంగా నగరంలోని ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. చారిత్రక వేయిస్తంభాల రుద్రేశ్వరాలయం నూతన ఆంగ్ల సంవత్సరాది సోమవారం భక్తులతో సందడిగా మారింది. ఉదయం ఉత్థిష్ట గణపతికి గరికాభిషేకం, రుద్రేశ్వరస్వామికి మహన్యాసపూర్వక ఏకవార రుద్రాభిషేకం నిర్వహించారు. పోలీస్ కమిషనర్ అంబర్ కిశోర్ ఝా దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. రుద్రేశ్వరస్వామిని పుదీన దండలతో ప్రత్యేకంగా అలకరించినట్లు ప్రధానార్చకుడు గంగు ఉపేంద్రశర్మ తెలిపారు. సిబ్బంది గోధుమల ప్రేమ్‌కుమార్, రజిత, రామకృష్ణ, రుద్రేశ్వర సేవాసమితి బాధ్యులు అశోక్, భరత్‌కుమార్, నాగరాజు పాల్గొన్నారు.

భద్రకాళీ దర్శనానికి పోటెత్తిన భక్తులు..

వరంగల్ : న్యూ ఇయర్ సందర్భంగా నగరంలోని భద్రకాళీ దేవాలయానికి భక్తులు పోటెత్తారు. ఉదయం నుంచే భద్రకాళీ అమ్మవారి దర్శనం కోసం క్యూలైన్లలో భక్తులు బారులు తీరారు. ఇబ్బందులు కలుగకుండా ఆలయ అధికారులు ఏర్పాట్లు చేశారు.

కాశీవిశ్వేశ్వరాలయంలో..

కాశీబుగ్గ : వరంగల్‌లోని కాశీబుగ్గలో కాశీ విశ్వేశ్వరస్వామికి మహన్యాస పూర్వక పూజలు నిర్వహించారు. అలాగే, ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. తెల్లవారు జాము నుంచి భక్తులతో ఆలయం కిక్కిరిసిపోయింది. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ బయ్యస్వామి, జిల్లా వెంకటేశ్వర్లు, మౌటం శ్రీనివాస్, పోచాలు, అర్చకులు, దేవాలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

వేంకటేశ్వరాలయంలో..

గిర్మాజీపేట : నూతన సంవత్సరం, ధనుర్మాస మాసోత్సవాల్లో భాగంగా సోమవారం విశేష పాశురం 'నాయగనాయ్'లను పురస్కరించుకొని బట్టలబజార్‌లోని వేంకటేశ్వరాలయంలో భక్తులు అధిక సంఖ్యలో హాజరై పూజలు చేసినట్లు ఈవో రత్నాకర్‌రెడ్డి తెలిపారు. మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు పాల్గొని భక్తులకు ఆలయ విశిష్టతను వివరించారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ శ్రీనివాసాచార్యులు, గందె గోవిందరాజులు, రవ్వ కృష్ణమూర్తి, నందకిశోర్, లక్ష్మణ్, అశోక్, యాథా శ్రీనివాస్, ఆలయ అర్చకులు, సిబ్బంది పాల్గొన్నారు.

మల్లికార్జునస్వామి సన్నిధిలో ఎమ్మెల్యే కడియం

స్వామివారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే కడియం శ్రీహరి

ఐనవోలు, జనవరి 1: మల్లికార్జునస్వామిని స్టేషన్ ఘన్‌పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సోమవారం దర్శించుకున్నారు. కడియంకు డీసీసీబీ చైర్మన్ మార్నేని రవీందర్‌రావు, ఎంపీపీ మధుమతి, జడ్పీ వైస్ చైర్మన్ శ్రీరాములు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. శ్రీహరి దంపతులు, కుమార్తెతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నూతన సంవత్సరంతో పాటు గెలిచిన తర్వాత మండల కేంద్రానికి రావడం మొదటిసారి కావడంతో ఎమ్మెల్యేకు నాయకులు, కార్యకర్తలు శుభాకాంక్షలు తెలపడానికి ఆసక్తి చూపారు. ఆయన వెంట ఆర్బీఎస్ మండల కోఆర్డినేటర్ సంపత్‌కుమార్, సొసైటీ వైస్ చైర్మన్ చందర్‌రావు, సర్పంచ్ కుమారస్వామి, ఎంపీటీసీలు కల్పన, రాజు, ఉప సర్పంచ్ సతీశ్, డైరెక్టర్లు శ్రీనివాస్, మాజీ సర్పంచులు సురేశ్, దయాకర్, నాయకులు రాజశేఖర్, తిరుపతి, రమేశ్, వెంకట్‌రెడ్డి, విజయ్‌భాస్కర్, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

అభయ హస్తం దరఖాస్తుల పంపిణీ

నర్సంపేట రూరల్, జనవరి 1: మండలంలోని పలు గ్రామాల్లో సోమవారం పంచాయతీ కార్యదర్శులు లబ్ధిదారులకు అభయ హస్తం దరఖాస్తులను పంపిణీ చేశారు. మండలంలోని గురిజాలలో జేపీఎస్ రాజమౌళి గ్రామ స్థాయి ఉద్యోగులకు దరఖాస్తులు నింపే విధానంపై అవగాహన కల్పించారు.

8 నుంచి నర్సింహ స్వామి జాతర

దామెర, జనవరి 1 : మండలంలోని ఊరుగొండ లక్ష్మీనర్సింహ స్వామి జాతర ఈ నెల 8వ తేదీ నుంచి ప్రారంభమవుతుందని ఆలయ ప్రధాన అర్చకుడు తూపురాణి శ్రీనివాసాచార్యులు సోమవారం తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

రూ.22 కోట్ల మద్యం తాగేశారు

సుబేదారి, జనవరి 1 : ఉమ్మడి వరంగల్ జిల్లాలో డిసెంబర్ 31న ఒక్క రోజే మందుబాబులు రూ.22కోట్లు మద్యం తాగారు. 2023కు వీడ్కోలు పలుకుతూ 2024 సంవత్సరానికి స్వాగతం పలుకడం కోసం మందు తాగి ఎంజాయ్ చేశారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని 295 వైన్‌షాపులు, 125 బార్‌షాపులకు గాను ఆదివారం ఒక్కరోజే రూ.22కోట్ల మద్యం అమ్మకాలు జరిగినట్లు ఎక్సైజ్ అధికారులు తెలిపారు. వీటిలో రూ.9.5కోట్ల బీర్లు సేల్ కాగా, రూ.12.5కోట్ల లిక్కర్ అమ్మకాలు జరిగినట్లు వివరించారు.

ఊరూరా అయోధ్య అక్షింతల పంపిణీ

నర్సంపేట రూరల్, జనవరి 1 : మండలంలోని దాసరిపల్లి గ్రామంలో సోమవారం అయోధ్య అక్షింతలు పంపిణీ చేశారు. రామ మందిర చిత్రపటాలు, అక్షింతలు గడపగడపకూ వెళ్లి అందించారు. ఈ నెల 22న ప్రాణ ప్రతిష్ఠ ప్రత్యక్ష ప్రసారాన్ని దేవాలయంలో వీక్షించాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఆరోజు సాయంత్రం 5 దీపాలు వెలిగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయోధ్య మందిరం దాసరిపల్లి సమితి సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

పోచమ్మమైదాన్‌లో..

పోచమ్మమైదాన్ : అయోధ్య నుంచి వచ్చిన అక్షింతలను వీహెచ్‌పీ ఆధ్వర్యంలో సోమవారం పంపిణీ చేశారు. పోచమ్మమైదాన్‌లో రామ జన్మభూమి ట్రస్ట్ సభ్యుడు రాఘవులు ఇంటింటికీ వెళ్లి అందజేశారు. స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, ఎంజీఎం రిటైర్డు ఆర్ఎంవో బందెల మోహన్‌రావు, నందాల చందర్‌బాబు, ట్రస్ట్ సభ్యులు పంపిణీ చేశారు.

హసన్‌పర్తిలో శోభాయాత్ర

హసన్‌పర్తి : అయోధ్య అక్షింతలతో మండల కేంద్రంలో భక్తులు సోమవారం శోభాయాత్ర నిర్వహించారు. ఈ వేడుకలకు కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్, పిట్టల కుమారస్వామి, సంతోష్‌రాజ్, పృథ్వీరాజ్, హరిశంకర్, మహిళలు పాల్గొన్నారు.

పోచమ్మమైదాన్ : అక్షింతలతో కార్పొరేటర్ కుమారస్వామి దంపతులు

పరకాలలో..

పరకాల : పట్టణ వ్యాప్తంగా అయోధ్య రామయ్య అక్షింతలను ఇంటింటికీ పంపిణీ చేశారు. అయోధ్య ఆలయాన్ని ప్రారంభించనున్న నేపథ్యంలో అయోధ్య నుంచి వచ్చిన అంక్షింతలను ఇంటింటికీ అందిస్తున్నారు.

హసన్‌పర్తి : అయోధ్య అక్షింతలతో శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

నర్సంపేట రూరల్ : అయోధ్య అక్షింతల పంపిణీని ప్రారంభిస్తున్న భక్తులు


పరకాల : ఇంటింటికీ అక్షింతలు పంపిణీ చేస్తున్న భక్తులు

కేటీఆర్‌కు పూల మొక్క అందజేస్తున్న దాస్యం వినయ్‌భాస్కర్

కేటీఆర్‌కు దాస్యం శుభాకాంక్షలు

హనుమకొండ, జనవరి 1 : బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్‌కు పార్టీ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో సోమవారం కలిసి పూల మొక్క అందజేశారు. నూతన సంవత్సరంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో బీఆర్‌ఎస్ పార్టీని మరింత బలోపేతం చేసి కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపాలని కేటీఆర్ దాస్యంకు సూచించారు. మాజీ సీఎం కేసీఆర్, బీఆర్‌ఎస్ పార్టీ వరంగల్ పశ్చిమ నియోజకవర్గం ప్రజలకు అండగా ఉంటుందని ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కేటీఆర్‌ను కలిసిన వారిలో కార్పొరేటర్ బోయినపల్లి రంజిత్‌రావు ఉన్నారు.

కీర్తి తోరణాల ప్రాంగణంలో పర్యాటకులు

కోటలో పర్యాటకుల సందడి

ఖిలా వరంగల్, జనవరి 1: చారిత్రక ఓరుగల్లు కోటలో సోమవారం పర్యాటకుల సందడి నెలకొంది. నూతన సంవత్సరం కావడంతో పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు భారీ సంఖ్యలో తరలి వచ్చారు. కోటలోని కీర్తితోరణాలు, కుష్‌మహల్, రాతికోట ఉత్తర ద్వారం, ఏకశిల గుట్ట, చిల్డ్రన్స్ పార్క్‌లో పర్యాటకులు గుంపులుగా తిరుగుతూ తమ సెల్‌ఫోన్లలో ఫొటోలు, సెల్ఫీలు తీసుకున్నారు. పర్యాటకుల తాకిడితో కోటలో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. వాహనదారులు ఇబ్బంది పడ్డారు. పర్యాటక ప్రాంతంలో పోలీసు ఔట్ పోస్టు ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న కవులు

కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణ

హనుమకొండ, జనవరి 1 : నూతన ఆంగ్ల సంవత్సరం సందర్భంగా తెలంగాణ రచయితల వేదిక ఆధ్వర్యంలో కవి సమ్మేళనం, పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. సోమవారం బాలసముద్రంలోని జయశంకర్ పార్క్ ఆవరణలో వేదిక అధ్యక్షుడు సాధు మహేందర్ అధ్యక్షతన ప్రపంచ దేశ కాలమాన పరిస్థితులపై కవి సమ్మేళనం నిర్వహించారు. సీనియర్ కవి కాసర్ల రంగారావు, నల్లెల్ల రాజయ్య రచించిన చావైనా-రేవైనా వీధి నాటిక (సింగరేణి ఓపెన్ కాస్టు విధ్వంసాలపై) పుస్తకాన్ని ఆవిష్కరించారు. సమ్మేళనంలో పిట్ట సాంబయ్య, కాసర్ల రంగారావు, అనిల్, పాల కుమారస్వామి, నక్క కుమారస్వామి, గుడికందుల ప్రకాశ్, నల్లెల్ల రాజయ్య, మల్లికార్జున్, రాంబ్రహ్మాచారి, ప్రసూన, పాల నందిని, సాధు మహేందర్ కవితలు చదివి సభికులను అలరించారు.

అయ్యప్పస్వామి పంచలోహ విగ్రహం బహూకరణ

శాయంపేట, జనవరి 1 : శాయంపేటలోని మత్స్యగిరి స్వామి ఆలయానికి అయ్యప్ప స్వామి పంచలోహ విగ్రహాన్ని శాయంపేటకు చెందిన శ్రీనివాస్ రెడ్డి, ప్రతాపరెడ్డి బహూకరించారు. ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ సామల భిక్షపతి, అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులకు విగ్రహాన్ని అందజేశారు.

అయ్యప్ప స్వామి విగ్రహం